జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 26-1-2026 | పేజీలు : 10




## మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కండి

సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు

వివరాలు 3లో...

## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ కోరుట్లలో

# రాజకీయ చలనం



- జోరుగా టికెట్ ఆశావహుల పైరవీలు
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి చర్చ

కోరుట్ల,జనవరి 25 ప్రజాజ్యోతి

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. వార్డు వార్డుకు ఆశావహుల సంఖ్య పెరుగుతుండటంతో, టికెట్ ఎవరికి దక్కుతుందనే అంశం ప్రధాన చర్చగా మారింది. రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులు తమ అవకాశాలను మెరుగుపర్చుకునే ప్రయత్నంలో భాగంగా స్థానిక నాయకులు, పార్టీ పెద్దలను ...

8లో...



## ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్

కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మిగతా 3లో...

## మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, జనవరి, 25 (ప్రజాజ్యోతి):మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ ...

మిగతా 6లో...



# మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కండి

## సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు

**కరీంనగర్ టౌన్, జనవరి 25 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని,కరీంనగర్ కార్పొరేషన్ లో సిపిఐ కార్పొరేటర్లుగా అడుగు పెట్టాలని సిపిఐ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే,సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం నాడు కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నగరానికి చెందిన సిపిఐ ముఖ్య నాయకులతో చాడ వెంకటరెడ్డి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ అను నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల కోసం,వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పార్టీ సిపిఐ అని,గత అనేక సంవత్సరాలుగా నగరంలో ఉన్న సమస్యలు,వార్డుల్లో ఉన్న సమస్యలపై నగర పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ



జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి న్యాలపట్ల రాజు,నగర నాయకులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,గామినేని సత్యం,మాడిశెట్టి అరవింద్,బాకం ఆంజనేయులు,కూన రవి,నేదునూరి లక్ష్మణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ నుంచి ఐఏఎస్ వరకు

## కరీంనగర్ గర్వకారణం గాజుల శ్యాం ప్రసాద్ లాల్

## టి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (ప్రజాజ్యోతి):**
డిప్యూటీ తాసిల్దార్?గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) స్థాయిని అధిగమించి ప్రతిష్టాత్మక ఐఏఎస్ హోదా సాధించిన కరీంనగర్ జిల్లాకు గర్వకారణమైన అధికారి గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్?కు ఘన సన్మానం నిర్వహించారు. ఆయన కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో-టీజీవో ఆధ్వర్యంలో స్థానిక ఫిలిం భవన్?లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాజుల శ్యాం ప్రసాద్ లాల్?ను గజమాలలు, శాలువాలతో సత్కరించిన ఉద్యోగ సంఘాల నాయకులు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సాధారణ ఉద్యోగిగా సేవ ప్రారంభించి అత్యున్నత పరిపాలనా హోదా సాధించడం ఉద్యోగులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిప్యూటీ తాసిల్దార్ నుంచి ఐఏఎస్ స్థాయికి చేరుకోవడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమన్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆపద్బాంధవుడిగా, శ్రేయోభిలాషిగా సేవలందించిన గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఉద్యోగులందరికీ ఒక ఐకాన్,



లెజెండరీ నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఎంతటి ఉన్నత స్థాయికి చేరినా తన మూలాలను, తన జిల్లాను, కరీంనగర్ ఉద్యోగులను మరవకుండా “అందరివాడిలా” ఉంటూ అందరి మనసులు గెలుచుకున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో-టీజీవో సంఘాల నాయకులు సంఘం లక్ష్మణరావు, మడిపల్లి కాళీచరణ్, ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, సందీప్ రావు, నాగుల అనిల్, పూర్ణచందర్ రెడ్డి, సత్యం, కొండల్ రెడ్డి, రామ్మోహన్, సత్యం శీను, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసన్నతో పాటు రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు వెంకట్రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బిజెపికి ఓటు వేయడం వృధానే

## కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, జనవరి 25 (ప్రజాజ్యోతి):**
కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ఓట్లు వేయడం వృధానేనని వారికి ఓటు వేస్తే కరీంనగర్ అభివృద్ధి కుంటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మేమంతా కలిసి కరీంనగర్ ను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆదివారం 64 డివిజన్లో గందె కల్పన ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్ర రావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపికి ఓటు వేస్తే మురిగిపోతుందని పేర్కొన్నారు. గల్లీ గల్లీలో సమస్యల పరిష్కారం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పారిశుద్ధ పనులు రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం తాగునీటి సరఫరా పోలీస్ పరంగా రెవెన్యూ



పరంగా సమస్యలు పరిష్కారం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుకుందామని రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక సమస్యలన్నీ కాంగ్రెస్తోనే పరిష్కారం అవుతాయని ప్రజలంతా కాంగ్రెస్ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు గందే కల్పన విశ్వేశ్వరరావు చక్రధర్ రావు కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చొప్పదండి ,జనవరి 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి, ఏడు నుండి పదవ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆరవ తరగతికి ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏడు నుండి పదవ తరగతిలో మిగిలిన సీట్లకు పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు.

# చొప్పదండిలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**
భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండిలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. యువ ఓటర్లు రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది. మొదటగా 2011 జనవరి 25న నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. నవీన్ కుమార్ ,మండల విద్యాధికారి మోహన్, సోషల్ వెల్ఫేర్ అధికారి సత్యం, ఎన్నికల నాయబ్ తహశీల్దార్లు కమ్రోద్దీన్, మన్మిత్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు త్రిపాల్ సింగ్, రహీమ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

**వేములవాడ, జనవరి, 25:(ప్రజాజ్యోతి).**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ



స్వామి వారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు...ప్రభుత్వవిప్వెంట,మార్కెట్కమిటీ,చైర్మన్,రొండి.రాజు. కాంగ్రెస్నాయకులుస్వామివారినిదర్శించికొన్నారు...

# నా భారతదేశం నా ఓటు

**శంకరపట్నం, జనవరి 25(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తహసిల్దారు సురేఖ మరియు తాజా మాజీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

## పొలాస నరేందర్

**వేములవాడ, జనవరి 25 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్?చార్జి పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. అయితే కోర్టుల అడ్డంకులు, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులను పెండింగ్‌లో పెట్టడం వల్ల బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. పార్టీ పరంగా మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం సరైనది కాదని, ఇక తేల్చాల్సింది గవర్నర్, రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వమేనని చేతులెత్తేయడం అన్యాయమన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కోర్టుల్లో న్యాయపోరాటం చేయడంతో పాటు, కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బీసీ ఓట్లతో గెలిచిన రాష్ట్ర, జాతీయ ఎంపీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు పార్లమెంటును స్తంభింపచేయాలని, లేదంటే రాజీనామాలకు సిద్ధపడాలని పొలాస నరేందర్ పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**చొప్పదండి ,జనవరి 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పలువురు కరీంనగర్ ఇందిరా భవన్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో వడ్లూరి సరిత-శ్రీనివాస్ దంపతులు, వడ్లూరి రాజయ్య, సింహాచలం తులసి -ప్రభాకర్ దంపతులు చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ , మునిగాల చందు, గుంటి స్వరూప, పిట్టల వెంకటేష్, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# కొడిమ్యాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**కొడిమ్యాల,జనవరి 25,(ప్రజాజ్యోతి):**
16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎస్?ఐ సందీప్ ఆధ్వర్యంలో కళాశాల నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాస్కర్,ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య,మండల రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్




**కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (ప్రజాజ్యోతి):**
ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందని అన్నారు. ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిడవిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. **ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్** :జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఈ ర్యాలీని ప్రారంభించారు. ఓటును మించి ఏది లేదు- నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**కోనరావుపేట: జనవరి.25(ప్రజాజ్యోతి):**
కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకై ఆదివారం నాడు ఆలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతనంగా ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో ఆలయధర్మకర్తలుతాళ్ళపెల్లితిరుపతిగౌడ్,రాజేశం గౌడ్,అధ్యక్షులు కొండం దేవరెడ్డి,ఉపాధ్యక్షులు ఈర్ల పర్ష రాములు,తాళ్ళపెల్లి తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గె మహేందర్,కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్, గౌరవ సభ్యులుగా ప్రభాకర్, రవి ,నాగరాజు, శివకృష్ణ ,మల్లేశం, అంజయ్య, భాస్కర్ రెడ్డి, లను ఎన్నుకున్నారు.



# గుల్లకోటలో జాతీయ ఓటర్ దినోత్సవం

**ఎండపల్లి,జనవరి 25 (ప్రజా జ్యోతి):**
మండలంలోనీ గుల్లకోట లో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ జాబితా లో పేరు లేనివారు తక్షణమే గ్రామంలో ఉన్న బిఎల్ఓ లను సంప్రదించి పాస్పోర్ట్ సైజ్ ఫోటో,ఆధార్ కార్డు తీసుకుని ఓటర్ లిస్టులో నూతనంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, బిఎల్వోలు భూసారపు భూలక్ష్మి,కొప్పుల పుష్పలత, గ్రామస్తులు జల్లెల కనకయ్య గోనె మల్లేశం బాషవేణి చంద్రయ్య కల్లేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# వన్యప్రాణుల గణన సర్వే విజయవంతం

**కొడిమ్యాల,జనవరి 25,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీ రేంజ్ పరిధిలో ఏఐటిఈ--2026 వన్యప్రాణుల గణన సర్వే కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. కొండగట్టు--కొడిమ్యాల రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొయినోద్దీన్ పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించబడిందని తెలిపారు. ట్రాన్సెక్ట్ లైన్ 2 కి.మీ,ట్రెయిల్ లైన్5కి.మీసర్వేలద్వారా జంతువుల పాదముద్రలు,మలవిసర్జనలు ఆధారంగాశాకాహార,మాంసాహారజంతువులగణన చేపట్టారని,ఈ సమాచారం వన్యప్రాణుల సంరక్షణ,అటవీ నిర్వహణకు ఉపయోగపడుతుందని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక తెలిపారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్,బేస్?క్యాంప్ వాచర్ మహేందర్ సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.



# ప్రధాన రహదారిపై మీటింగ్‌లా..అనుమతులేలా ఇస్తారు..

## బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి



**తిమ్మాపూర్ జనవరి 25 ( ప్రజాజ్యోతి ):** అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయితే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగుతుంది.ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది.అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు.ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యలపై నమోదు చేయడం జరుగుతుంది.ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ కాంగ్రెస్‌లో చేరిక

## కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ జనవరి 25 (ప్రజాజ్యోతి):-**
కరీంనగర్ పురపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో బీఆర్ఎస్ పార్టీ కోలుకోలేని దక్కా తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ , నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, టెంపుల్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్యతోపాటు అనేక మంది గులాబీ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం అల్గునూర్ చౌరస్తాలో 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అల్గునూర్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెగించి కొట్లాడగలిగే సత్తాగల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపు కోసం బేషరతుగా మద్దతించేందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఈ సందర్భంగా వారు నిర్ధ్వంద్వంగా ప్రకటించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన అల్గునూర్ ప్రజలు గోపు మల్లారెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. తన మాదిరిగానే రాజకీయాల్లో వెన్నంటి ఉంటున్న గోపు మల్లారెడ్డిని కూడా గెలిపించి కాంగ్రెస్ పార్టీని గౌరవించాలన్నారు. అల్గునూరు గ్రామంపైన, ప్రజలపైన తనకు ఎనలేని ప్రేమ ఉందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే విషయంలో ఏ లోటు రానివ్వకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాల గురించి, సంక్షేమం,అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో హామీల మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లలోపు వాడకందారులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు. గోపు మల్లారెడ్డి ఎప్పుడూ తన స్వార్థప్రయోజనాల కోసం కాకుండా ప్రజలహితం, గ్రామాభివృద్ధికి తపన పడుతుంటాడని, ఇందు కోసం పట్టుదలతో పనులు సాధించుకోగలుగుతాడని, పనుల సాధనలో గోపు మల్లారెడ్డి జగమొండిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే నిరంతరం ఆరాటపడే గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. గోపు మల్లారెడ్డితో చాలా ఏళ్లుగా అనుబంధం ఉందని, ఎప్పుడూ తన కోసం కాకుండా ప్రజల కోసం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటాడని పేర్కొన్నారు. ప్రజల కోసం పాటుపడే వ్యక్తిని గెలిపించుకుంటే సమస్యలు తీరుతాయన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వద్దకు గోపు మల్లారెడ్డి పలుమార్లు వచ్చారని, ఇప్పటికే 50 లక్షలకు పైగా సుడా నుంచి నిధులు మంజూరు చేసినట్టు చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెప్పారు. ప్రజల ఆప్యాయత, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల అభిప్రాయాల మేరకు గోపు మల్లారెడ్డి గెలుపు ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ అల్గునూరు ను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్టు చెప్పారు. తాను ఎప్పుడూ సొంత పనుల కోసం పాకులాడలేదని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూనే ఉన్నానన్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, ఆ పార్టీకి చెందిన కుల సంఘాల నాయకులు జాప రాఘవరెడ్డి, రవీందర్ రెడ్డి, పడాల రమేశ్ గౌడ్, చిందం మల్లేశం,ప్రశాంత్ గౌడ్, జాప లక్ష్మారెడ్డి, జాప వెంకట మల్లారెడ్డి, గోపు అనిల్ రెడ్డి, ఎండీ నిరాజ్, చిల్ల రాములు, తమ్మనవేణి ఓదెలు, వేల్పుల సంతోష్, ఎం.రవి, సంకరి కనకయ్య తదితరులు ఉన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది లక్ష్మినారాయణ రెడ్డి, పార్టీ నాయకులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, శ్రీగిరి రంగారావు, గువ్వ రాజేందర్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, అట్ల అనిల్, తొర్తి అరవింద్, ముంజ స్వాతి, కొమ్మ శ్రీనివాస్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, బైర సంతోష్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత




**కరీంనగర్ క్రైం,జనవరి 25,ప్రజాజ్యోతి:**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం నగునూర్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ను పట్టుకున్నామని తెలిపారు, పట్టుబడిన వారిలో నగునూరు గ్రామానికి చెందిన ఒల్లేపు అజయ్,బండారి సంపత్ ఉన్నారని తెలిపారు,రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి వారిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ పేర్కొన్నారు,ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అట్టి వారిపై పి.డి యాక్ట్ నమోదు చేస్తామని సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ఘనంగా వార్షిక పోలీస్ డీమొబిలైజేషన్ పరేడ్

**కరీంనగర్ క్రైం,జనవరి 25,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అన్యువల్ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా సిబ్బందికి వృత్తిపరమైన శిక్షణను పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు.బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత, ఇలాంటి వార్షిక శిక్షణా తరగతులు పోలీసుల్లో మరింత నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. గత నాలుగు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో సిబ్బందికి క్షేత్రస్థాయి విధులకు సంబంధించిన పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చారన్నారు. వివిధ రకాల తుపాకుల వినియోగం, మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణ, ఖైదీలను కోర్టులకు లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు తెలిపినట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఆర్.ఐ. పరిపాలన రజినీకాంత్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# రంగారావు పల్లిలో ఘనంగా ఓటర్ దినోత్సవం

**గంగాధర జనవరి 25:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం రంగారావు పల్లి గ్రామ పంచాయతీ అవరణలో ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఓటర్లచే సర్పంచ్ దాసరి శంకరయ్య ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. దాసరి శంకరయ్య గ్రామ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ..ఓటు తరతరాల గతిని మార్చే అస్త్రం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం, ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యమవుదం అని పిలుపునిచ్చారు.



# గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి

**జాతీయ అవార్డు గ్రహీత - దేవి రాజలింగు**



**ధర్మారం,జనవరి25(ప్రజా జ్యోతి న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించే కార్యక్రమాలలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా పెట్టి ఆయనకు ఘన నివాళులర్పించాలని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత,ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, బిజెపి ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాదాపుగా రెండు శతాబ్దాల పాటు ఆంగ్లేయుల పాలనలో ఉన్న భారత మాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత1940లో విముక్తి లభించిందని,దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ విలువైన ప్రాణాలను త్యాగాలు చేశారన్నారు.1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన 1950వ దశకాలంలో దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు1950 జనవరి 26న భారత్ అవతరించిందని అదే రిపబ్లిక్ డే, ప్రతి సంవత్సరం జనవరి 26న మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా,రెండు సంవత్సరాల11 నెలల18 రోజులు కష్టపడి,ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించడంలో పెద్దన్న పాత్ర పోషించారని,భారత రాజ్యాంగంలో అంబేద్కర్ అన్ని వర్గాల వారికి సమాన హక్కులు అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో ముందు ఉండేటట్లు అవకాశాలు కల్పించారన్నారు. అంబేద్కర్ ని అందరం గౌరవించుకోవడం ఎంతైనా అవసరం ఉన్నది.కావున 26 జనవరి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల స్థలాలలో ఎక్కడైతే భారత త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తామో,అక్కడ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి వారిని గౌరవించవనీ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయాలి ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్

**వేములవాడ, జనవరి, 25:(ప్రజాజ్యోతి).** బహుజన క్లాస్ టీచర్స్ అసోసి యేషన్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణప్రభుత్వవిప్,ఆది.శ్రీనివాస్,చేతులమీదుగాఆవిష్కరణగావించ డంజరిగింది.ఈ సందర్భముగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికిఉపాధ్యాయులుకృషి చేయాలని వారు కోరారు. బహుజన క్లాస్ టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల. లక్ష్మణ్ గౌడ్ మాట్లా డుతూబీసీఉపాధ్యాయులకు, పదోన్నతులలోరిజర్వేషన్‌కల్పించాలని,బీసీలకు,విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వవిప్, ఆది శ్రీనివాస్,ను కోరారు.2010 కి ముందునియామకమైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు, టెట్ రద్దుపరచాలని,ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,వికృర్తి.లక్ష్మీనారాయణ. రాష్ట్ర కార్యదర్శి బండారి. మల్లేశం, జిల్లాఅధ్యక్షులు,పులి. రామ్ గోపాల్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇటికాల.సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ.కృష్ణహరి,వనపర్తి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# దేవి ప్రవంతి లక్ష్మీనరసయ్య దంపతులకు మధర్ థెరిస్సా సేవా పురస్కారం



**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 25:** సామాజిక స్వచ్ఛంద సేవలు చేస్తూ రాజకీయ, సేవా రంగాల్లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి ప్రవంతి- లక్ష్మీనరసయ్య దంపతులకు ప్రతిష్ఠాత్మక "మదర్ థెరిస్సా స్ఫూర్తి సేవా పురస్కారం" లభించింది. వసుంధర విజ్ఞాన వికాస మండలి అనుబంధ సంస్థ అయిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఈ అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు వెల్లడించారు.పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా--ఆరోగ్య రంగాల్లో నిరంతర సేవలు అందిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందిన ఈ దంపతుల కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందించనున్నట్లు తెలిపారు.ఈ సేవా పురస్కారాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో త్వరలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు దేవి ప్రవంతి లక్ష్మీ--నరసయ్య దంపతులను అభినందించారు.

# పర్యావరణ పరిరక్షకుడు కి ఇండియన్ ఐకాన్ స్ఫూర్తి పురస్కారం

**దుంపెన రమేష్**




**ఎల్లారెడ్డిపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపిన రమేష్ కి వరంగల్ లో ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారి చే ఇండియన్ ఐకాన్ స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు .స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతి ,ఉత్సవాలను పురస్కరించుకొని పర్యావరణ రంగంలో సామాజిక సేవలో విశేషమైన కృషి చేసినందుకు గాను ఆయనకి పురస్కారం అందించినట్లు తెలంగాణ వివేక్ రచయితల సంఘం అధ్యక్షుడు వాసర వేణి పరుశరాములు తెలిపారు .రమేష్ 2011 నుండి 50000 పైగా మొక్కలను పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరికి ఐదుకు తక్కువ కాకుండా మొక్కలు నాటాలని నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళాడు. ఈ అవార్డు లభించడం తో పలువురు సామాజిక సేవకులు మల్లు గారి నర్సాగౌడ్ ,జనపాల శంకరయ్య ,పరశురాం ,ధనరాజ్, అభినందనలు తెలియజేశారు.

# బ్లూ బెల్స్ పాఠశాలలో యూలో టెక్కీ-రోబోటిక్స్ ప్రాజెక్టుల ప్రదర్శన




**కరీంనగర్ టౌన్, జనవరి 25 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో ఆదివారం యూలో టెక్కీ, రోబోటిక్స్, స్కిల్ దర్బార్ ప్రాజెక్టుల ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న సుమారు 350 మంది విద్యార్థులు కోడింగ్, రోబోటిక్స్?కు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. రోవ్ కార్, లైన్ ఫాలోవర్, ఆటోమేటిక్ నైట్ ల్యాంప్, పైథాన్,హెచ్ టి ఎం ఎల్ డిజిటల్ స్టోరీ టెల్లింగ్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొనగా, ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.

# క్రికెట్ లీగ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్, జనవరి 25( ప్రజాజ్యోతి):** జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న నిర్వహించే పిపిఈటిపి సూపర్ సిక్స్ క్రికెట్ లీగ్ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆదివారం మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులకు అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అదేవిధంగా ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత కాలంలో క్రీడలకు ఆదరణ పెరిగిందని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పిఈటి పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు, ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు నందెల్లి మహిపాల్, జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతమ్ రెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్, ముఖ్య సలహాదారు సిలివేరి మహేందర్ తోపాటు మైపాల్, ముఫాజిల్ , స్వామి, ప్రశాంత్, దుర్గరాజు, రవి, శివ, నరేందర్, జీవన్, అనూప్ కుమార్, శ్రీధర్ గౌడ్, గౌతమ్ రెడ్డి, రవికుమార్, మహ్మద్రుఫ్, షరీఫ్, శ్రీధర్, రాజు, అంజి, ప్రశాంత్, రాకేష్, మనీ, వినయ్, సుశీల్, మహేందర్, శ్రీనివాస్ నాయక్, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# కుబేర లెనిన్ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్, జనవరి 25 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కుబేర లెనిన్ వస్త్ర దుకాణాన్ని ఆదివారం రోజున ప్రారంభించిన మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు సుధీర్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్,లెనిన్ స్టోర్ నిర్వాహకులు సుజాత, భగవాన్, దేవేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



**ఎల్లారెడ్డిపేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని, వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఎల్లారిపేట మండలం గుండారం రాచర్ల గొల్లపల్లి గ్రామాలలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాలు నిర్వహించారు,రాచర్ల గొల్లపల్లి మార్కండేయ టెంపుల్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరుద్యోగులు నిరుపేదలు ఇతరదేశాలకు వలసలు పోకుండా నిరోదించడానికి స్థానికంగా ఉండి 100 రోజుల పని కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఏక్కడబడితే అక్కడ ఆడుతూపాడుతూ రెండు మూడు గంటలు పని చేసుకొనేవారమని వారానికోసారి డబ్బులు వచ్చేవని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి ప్రస్తుతం పేరు మార్చడమే కాకుండా ఈ పథకాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందని పని విధానాలను మార్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేద ప్రజలకు నిరుద్యోగులకు పని లభించకుండ చేసిందన్నారు, కాంట్రాక్టర్ లకు లాభం చేసేందుకే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శించారు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ , కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి లు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరెడ్డి శెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్ , బాపురెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా,మాదాస్ బాబు నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ నారా గౌడు, గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుదాకర్ గౌడ్, గంట బుచ్చాగౌడ్ , వంగ శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రేమ్, షకీల్ , భూంరెడ్డి , లక్ష్మణ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాగౌడ్ , బాల్ చందర్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు, సమావేశానికి వచ్చిన ఉపాధి హామీ కూలీలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.

# చల్లూరు ఇసుక క్వారీ అక్రమాలు వాస్తవమే

### నిజనిర్ధారణ కమిటీ నివేదిక



**వీణవంక, జనవరి 25,( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో చల్లూరు ఇసుక క్వారీ కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. మానవ హక్కుల వేదిక, పర్యావరణ పరిరక్షణ వేదిక, రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందం క్వారీ ప్రాంతాన్ని పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చింది.నిబంధనల ప్రకారం ఒకటి నుంచి రెండు మీటర్ల లోతులోనే ఇసుక తీయాల్సి ఉండగా, ఇక్కడ 6–-7 మీటర్ల లోతు వరకు అక్రమంగా ఇసుక తవ్వుతున్నారని కమిటీ వెల్లడించింది. చల్లూరు గ్రామానికి మాత్రమే అనుమతి ఉండగా, ఇప్పలపల్లి గ్రామ శివారులోనూ ఇసుక తవ్వకం జరుగుతోందని తెలిపింది.ఇసుక తవ్వకాల కారణంగా ఇప్పలపల్లి, చల్లూరు, మంచిర్యామికి చెందిన రైతుల బావులు, మోటార్లు, పైపులైన్లు ధ్వంసమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా సుమారు 200 మందికి పైగా రైతుల పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.అక్రమాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని కమిటీ విమర్శించింది. వాల్టా చట్టాన్ని రైతులపై కాకుండా ఇసుక క్వారీ యజమానిపై వర్తింపజేయాలని డిమాండ్ చేసింది. రైతుల నీటి పారుదల వ్యవస్థలను పునరుద్ధరించాలని, క్వారీ యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరింది.ఈ కార్యక్రమంలో డా. ఎస్. తిరుపతయ్య, ఉమామహేశ్వర దహగమ, ముడిమడుగుల మల్లన్న, న్యాయవాది పందిళ్ల రంజిత్ కుమార్, సామాజిక కార్యకర్త కొంటు రాజు తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డు ను పరిశీలించిన కమీషనర్



**కరీంనగర్ టౌన్, జనవరి 25( ప్రజాజ్యోతి):** డంపుయార్డు లో ఏళ్ళ తరబడి పేరుకు పోయిన లెగసీ వేస్టును ఫ్రెష్ వేస్టును సైతం పూర్తి స్థాయిలో ప్రక్షాళ చేసేలా నగరపాలక సంస్థ చర్యలు తీస్కుంటుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం లో భాగంగా ఆదివారం రోజు బైపాస్ రోడ్డులో గల డంపుయార్డును కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియ ను తనిఖీ చేసి పరిశీలించారు. సంబంధిత ఏజెన్సీ, ఇంజనీరింగ్ అధికారులకు బయోమైనింగ్ విధానం పై పలు సూచనలు చేశారు. పక్రియను వేగవంతంగా కొనసాగించిపూర్తి స్థాయిలో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరు నెలల్లో పేరుకు పోయిన చెత్తను ప్రక్షాలన చేసేలే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, ఏజెన్సీ ప్రతి నిధులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు





**కరీంనగర్ టౌన్, జనవరి, 25( ప్రజాజ్యోతి):** మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఆదివారం రాత్రి 32 డివిజన్ హుస్సేన్ పురలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డివిజన్ కాంగ్రెస్ నాయకుడు ఎం ఏ అహ్మద్ నవీద్ తో కలిసి రాజేందర్ రావ్ ప్రారంభించారు. అంతకుముందు రాజేందర్ రావ్ వారితో కలిసి నాకా చౌరస్తా నుంచి ర్యాలీగా 32వ డివిజన్ హుస్సేన్ పురకు తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మైనార్టీ సోదరులకు ప్రజలకు అభివాదం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్రావు మాట్లాడుతూ మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావుతో మైనార్టీ సన్నిహిత సంబంధాలు ఉండేవని మైనార్టీల సంక్షేమానికి జగపతిరావు కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన కాలంలో జగపతిరావు కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని తెలిపారు. కరీంనగర్లో గల్లి గల్లికి వెళ్లిన జగపతిరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని తెలిపారు. జగపతిరావు ఆశయాల సాధనకు నిరంతరం పాటుపడుతున్నానని కరీంనగర్ ప్రజల బాగోగుల కోసమే నిరంతరం తపన పడుతున్నానని రాజేందర్ రావు చెప్పారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సమద్ నవాబ్ మా తండ్రి జగపతిరావుకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. ఆయన కుమారుడు నవీద్ కు ప్రజల్లోనూ మంచి పేరు ఉందని డివిజన్ ప్రజలు ఆదరించాలని రాజేందర్రావు కోరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మైనార్టీలంతా గెలిపించాలని తద్వారా మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ నాయకులు మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సేవలు

**- పెద్దపల్లి నుంచి 175 బస్సులు**

**మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు పెద్దపల్లి నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు ప్రారంభించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. జాతరకు భక్తుల రాకపోకలు సులభతరం చేసేందుకు మొత్తం 175 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఆదివారం పెద్దపల్లి ఆర్టీసీ డిపో వద్ద జాతర ప్రత్యేక బస్సు సేవలను ఎమ్మెల్యే విజయ రమణారావు ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేశామని, పనులు శరవేగంగా సాగుతున్నాయని, త్వరలోనే డిపో ప్రారంభం కానుందని చెప్పారు.మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిపో వద్ద అధిక సంఖ్యలో బస్సులు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని పేర్కొంటూ భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి నుంచి నేరుగా మేడారం వరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్?ఎం భూపతి రెడ్డి, డీఎం కల్పన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు నేతాజీ

**ఐటిఐ కళాశాలలో ఘనంగా నేతాజీ జయంతి**

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 25:** జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు, స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు వక్తలు అన్నారు. మై భారత్, సుభాష్ చంద్రబోస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా పరాక్రమ్ దివాస్ పురస్కరించుకొని కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐటిఐ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏటీసీ మాస్టర్, ట్రైనర్ శివ కుమార్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వీరిలో ఫస్ట్ ప్రైజ్ ఆరెల్లి డానీ గెలుపొందారు.వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేతాజీ జయంతిఅధికారికంగా పరాక్రమ్ దివస్ లేదా పరాక్రమ్ దివస్ అని పిలుస్తారని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్?ది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఓ ప్రత్యేక పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, యువజన సంఘాల నాయకులు మహేష్, రాహుల్, సాయికుమార్, రాకేష్ తదితరులున్నారు.



# వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌ను కలిసిన రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కమిటీ



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 25 (ప్రజాజ్యోతి)** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పెద్దపల్లి డబుల్ బెడ్‌రూమ్ రాంపల్లి గ్రూప్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రవి, ప్రచార కార్యదర్శి సబీర్ భాష, కోశాధికారి నల్ల సతీష్, ఈసీ సభ్యులు ఈర్ల సురేష్, పల్లె సత్యం గౌడ్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసుల సమస్యలు, అభివృద్ధి అవసరాలను వివరించారు. కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరగా, చైర్మన్ గాని సానుకూలంగా స్పందించి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగిందని, భవిష్యత్తులో పరస్పర సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు వెల్లడించారు.

# మేడారం జాతర ఆర్టీసీ సిబ్బందికి సితార హాస్పిటల్ ఆధ్వర్యంలో టీ షర్టుల పంపిణీ




**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) జనవరి 25:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవలందించే ఆర్టీసీ సిబ్బందికి సితార హాస్పిటల్ అండగా నిలిచింది. ఈ జాతరలో అహోరాత్రులు శ్రమించే డ్రైవర్లు, కండక్టర్లు,ఇతర అధికారుల కోసం హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేకంగా రూపొందించిన టీ-షర్టులను పంపిణీ చేసింది. ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మేడారం జాతర క్యాంపులో విధులు నిర్వహించే సిబ్బందికి సితార హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ టీ షర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే ఆర్టీసీ కార్మికులు, జాతర రద్దీలో పడే శ్రమను గుర్తించి తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వేలాది మంది భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతగా వీటిని అందజేస్తున్నామన్నారు.ఆర్టీసీ అధికారులు సితార హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి ప్రోత్సాహకాలు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి, పెద్దపల్లి క్యాంప్ ఇన్చార్జి, జగిత్యాల డిఎం కల్పన, పెద్దపల్లి బస్ స్టాండ్ సీనియర్ మేనేజర్ కేఆర్ రెడ్డి, జాతర క్యాంపు ఇన్చార్జి గూడూరి రాములు, మామిడి శ్రీనివాస్, డాక్టర్ జాదవ్ రాజకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుప్రజా, కళ్లెం మహిపాల్ రెడ్డి, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వమిత్ గౌతమ్ అరెస్టు చట్ట విరుద్ధం

**భీమ్ సేన బహ్రెయిన్ టీమ్**



**కొడిమ్యాల,జనవరి 25,(ప్రజాజ్యోతి):** 14 ఏళ్ల కుర్రవాడు అశ్వమిత్ గౌతమ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని భీమ్ సేన బహ్రెయిన్ టీమ్ తీవ్రంగా ఖండించింది.వందల పుస్తకాలు చదువుతూ రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తినందుకే అతడిని అరెస్ట్ చేయడంప్రజాస్వామ్యానికివిరుద్ధమనివారుఆరోపించారు.ప్రభుత్వం ప్రజలపై చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ,దోపిడీ చేస్తున్న నాయకులను ఆధారాలతో బయటపెడుతున్నాడనే కారణంతోనే అశ్వమిత్ గౌతమ్‌పై కేసులు పెట్టారని భీమ్ సేన పేర్కొంది.ఇది భావప్రకటనస్వేచ్ఛనుఅణిచివేయడమేననివిమర్శించింది.అశ్వమిత్ గౌతమ్‌ను వెంటనే విడుదల చేసి,అతనిపై పెట్టిన కేసును కొట్టివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని భీమ్ సేన బహ్రెయిన్ టీమ్ డిమాండ్ చేసింది.ప్రశ్నించే గొంతులను తొక్కాలని ప్రయత్నిస్తే లక్షల గొంతులుగా కదులుతామని హెచ్చరించింది.రానున్న రోజుల్లో ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలకు గట్టిగా ఎదురుదెబ్బ ఇస్తామని,రాజకీయంగా తగిన సమాధానం చెబుతామని భీమ్ సేన బహ్రెయిన్ టీమ్ తెలిపింది.

# రోడ్డు కిరువైపులా అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు

**గ్రామ సర్పంచ్,పాలక వర్గానికి వెల్లువెత్తుతున్న అభినందనలు**



**ఎండపల్లి,జనవరి 25,(ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో మున్నయ్య పల్లె నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రహదారికి ఇరు వైపుల పిచ్చిచెట్లు, దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంకిగా మారాయి. రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వెంటనే జేసీబీ ఏర్పాటుచేసి రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను,చెట్ల కొమ్మలను తొలగించారు.దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండాఅడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు,కాగా చెట్ల కొమ్మలు తొలగించి పాద చారుల వాహనదారుల సమస్య పరిష్కారానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,కుపంచాయతీపాలకవర్గానికి వాహనదారులు,పాదాచారులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు,

## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వేళ

# కోరుట్లలో రాజకీయ చలనం..

**- జోరుగా టికెట్ ఆశావహుల పైరవీలు - కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి చర్చ**



కోరుట్ల,జనవరి 25 (ప్రజాజ్యోతి)
మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. వార్డు వార్డుకు ఆశావహుల సంఖ్య పెరుగుతుండటంతో, టికెట్ ఎవరికి దక్కుతుందనే అంశం ప్రధాన చర్చగా మారింది. రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులు తమ అవకాశాలను మెరుగుపర్చుకునే ప్రయత్నంలో భాగంగా స్థానిక నాయకులు, పార్టీ పెద్దలను కలుస్తూ పైరవీలు ప్రారంభించారు. కొందరు అభ్యర్థులు గతంలో చేసిన సేవలను ప్రస్తావిస్తూ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తుండగా, మరికొందరు వేరే పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో అడుగుపెట్టినా అవకాశం దక్కుతుందనే ఆశతో రంగంలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ పంపకాలపై అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన కొన్ని ఎన్నికల్లో పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ఇటీవల పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇస్తారని ఉదాహరణలు ఉన్నాయన్న అభిప్రాయం కొంతమంది కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారిని గుర్తించి, వారికే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఇదే సమయంలో, అన్ని అంశాలను పరిశీలించి సమతూకంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానంపై ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ కోరుట్ల పట్టణంలో టికెట్ ఆశావహుల సందడి పెరుగుతుండగా, పార్టీల్లో అంతర్గత చర్చలు మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలిసర్పంచ్ భూక్య బుజ్జి సురేష్

చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):
చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కార్యకర్తలు మహిళ సంఘ సభ్యులు ప్రజలు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ లు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.. చెత్త పేపర్లు కాగితాలను చెత్తబుట్టలో వేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.. రోడ్ల పైన చిత్తు కాగితాలు వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుద్యా వెంకన్న గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క సీనియర్ నాయకులు బోనగిరి



సారయ్య బాధవత్ పెద్ద వీరు వీరు నాయక్ భద్రు రాంసింగ్ చందర్ వీరు వస్రాం వీరు బీమా మల్లు కిశోర్ సేవియా వార్డు సభ్యులు ఒంటరి రాజు తూటి రాణి శ్రీను శ్రీకాంత్ స్వరూప వీరు సురేష్ నవీన్ పద్మ భీమ యాదమ్మ స్వామి యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ కయాజ్ తేజవత్ శివ ఒంటరి అశోక్ శ్రీకాంత్ రాజు రమేష్ రవీందర్ రంజిత్ సీఏ పడిదం మహేందర్ ఇస్లావత్ జ్యోతి గ్రామ పంచాయతీ సిబ్బంది కర్రెద్ద రాజు మేడి ఎల్లా గౌడ్ బోనగిరి కొమ్మాలు బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

**- రామప్పలో దుకాణదారులకు ఎస్సై కౌన్సిలింగ్ - 320 పోలీసు సిబ్బందితో రామప్పలో భారీ భద్రత**
**- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**

వెంకటాపూర్ ములుగు జనవరి 25(ప్రజాజ్యోతి):
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలో చిరు దుకాణదారులు రామప్ప దేవాలయానికి దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి చేయవద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. ఆదివారం రామప్ప దేవాలయం వద్ద ఉన్న దుకాణదారులతో మాట్లాడుతూ..రోడ్డుమీద ఇరువైపులా ఆటో రిక్షాలు, తోపుడుబండ్ల ద్వారా దుకాణాలు ఏర్పాటు చేసుకుని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వాటిని తొలగించారు.మళ్లీ పునరావృతం అయితే కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.మేడారం జాతర సందర్భంగా రామప్ప దేవాలయానికి లక్షల మంది భక్తులు వస్తారని, అలాగే గుర్రంపేట జాతర కోసం 320 మంది పోలీసు సిబ్బందితో పాటు ఒక డిఎస్పీ,నలుగురు సిఐలు,12 మంది ఎస్సైలతో భారీ భద్రత ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం నుండి పోలీస్ సిబ్బంది విధులలో పాల్గొంటారని అన్నారు.

## ఓటర్ నమోదు పై అవగాహన



బుగ్గారం, జనవరి 25 (ప్రజాజ్యోతి):
జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బుగ్గారం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో అధికారులు ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోకపోతే వెంటనే తమ గ్రామాల బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. కొత్తగా ఓటర్?గా నమోదు కావాలనుకునే వారు పాస్?పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు వంటి పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అలాగే ఓటర్ జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాల్లో మార్పులు ఉన్న వారు కూడా బూత్ లెవల్ అధికారుల ద్వారా సవరణలు చేయించుకోవచ్చని వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ భువనేశ్వర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి చేయూతగా పూర్వ విద్యార్థులు

లింగాల గణపురం,జనవరి, 25(ప్రజాజ్యోతి):
జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు జహంగీర్ చిన్న కూతురు ఇటీవలే అనారోగ్యంతో తో బాధపడుతుండగా తనతోపాటు పదవ తరగతి వరకూ (1998-1999) కలిసి చదువుకున్న విద్యార్థులు విషయం తెలుసుకొని మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చేయూతగా 32.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆర్థికంగానే కాకుండా ఎలాంటి సమస్య వచ్చిన స్నేహితుడి కోసం ముందు ఉంటామని అన్నారు..

## మేడారం అమ్మవార్లను దర్శించుకున్న సిపి దంపతులు

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు సిపి దంపతులను సత్కరించి మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పసుపు,కుంకుమ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో మేడారం జాతర - 2026 బందోబస్తు ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.ద

## ఓటరు ప్రతిజ్ఞ చేయించిన జి.పి.ఓ బండి శ్రీనివాస్

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 25
ఆదివారం రోజున ఓటరు దినోత్సవం పురస్కరించుకుని భూపాలపల్లి లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయములో జంగేడు జిపిఓగా పనిచేస్తున్న బండి శ్రీనివాస్ బాలికలచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాలికలనుద్దేశించి మాట్లాడుతూ,ఓటు అనేది ఒక శక్తివంతమైన సాధనం మరియు సార్వత్రిక వయోజన ఓటు హక్కు ప్రక్రియ ద్వారా తన ఎంపికను వినియోగించుకోవడం ద్వారా దేశంలో పాలన ప్రక్రియలో పాల్గొనడానికి ఒక పౌరుడికి ఉన్న అమూల్యమైన హక్కు ఓటుహక్కు అని, ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత,బాధ్యతాయుతంగా ఓటు వేయాలని, ప్రలోభాలకు లోనుకాకుండా నైతిక ఓటింగ్?ను ప్రోత్సహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరీ, పాఠశాల సిబ్బంది మరియు బి ఎల్ ఓ అనూష పాల్గొన్నారు.